# ఎన్డీఏ కూటమి విజయం

## టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం తథ్యమని పులివెందుల నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఇస్లాంపురం మరియు గుంత బజార్‌లో బీటెక్ రవి ఆయన సతీమణి మారెడ్డి లతారెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వారిరువురు ఇంటింటికి తిరుగుతూ కూటమి మ్యానిఫెస్టో పథకాలను ప్రజలకు వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించవలసింది గా ప్రజలను అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమం

4లో

సూర్య
ప్రతి దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
30 మంగళవారం, ఏప్రిల్ 2024 పేజీలు: 08



# 'రాజు' గారి వ్యూహాలు అదుర్స్



**టిడిపి గెలిపే లక్ష్యంగా అడుగులు**

**రాజంపేటలో రోజురోజుకు బలపడుతున్న టిడిపి**

**అందరినీ ఒక్క తాటికి పైకి తెచ్చిన వైనం,,**

**టికెట్ దక్కకపోయినా టిడిపి గెలుపే లక్ష్యం అంటున్న చమర్తి**

**టిడిపి అభ్యర్థి సుగవాసికి సంపూర్ణ మద్దతు**

**పోల్ మేనేజ్మెంట్ పై ప్రధాన దృష్టి,,,**

ఆయన రాజంపేట నియోజకవర్గం టిడిపి అభ్యర్థిత్వం ఆశించారు. అందుకోసం గత కొన్ని సంవత్సరాలుగా రాజంపేటలో తీవ్రంగా పనిచేస్తూ, ప్రతి గ్రామంలోనూ సొంత వర్గాన్ని తయారు చేసుకున్నారు. తనకు టికెట్ వస్తే ప్రతి గ్రామంలోనూ విజయవంతంగా పోల్ మేనేజ్మెంట్ నిర్వహించుకునేందుకు బాగా కసరత్తు చేశారు. అయితే కొన్ని కారణాల వలన టిడిపి అధిష్టానం సుగవాసి బాలసుబ్రమణ్యంకు టికెట్ కేటాయించడంతో వేరే ఎవరైనా అయితే నానా హంగామా చేసేవారు. అయితే పార్టీకి విధేయుడుగా, టిడిపికి గెలిపే లక్ష్యంగా పనిచేస్తున్న ఈయన మాత్రం టికెట్ దక్కకపోయినా మరుసటి రోజు నుండే టిడిపి అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థికి పూర్తి మద్దతు ఇవ్వాలని తన అనుచరులకు, టిడిపి శ్రేణులకు సూచించారు. అంటే మరి ఆయన పార్టీ పట్ల విధేయత ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఇంతకీ అతను ఎవరనుకుంటున్నారా రాజు విద్యాసంస్థల అధినేత, రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు.

4 లో

# గెలుపే లక్ష్యంగా మాధవి రెడ్డి

కడప బ్యూరో మేజర్ న్యూస్ : కడప నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డెప్పగారి మాధవిరెడ్డి గెలుపే లక్ష్యంగా ఈ ఎన్నికలలో తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ పార్టీలో ఉన్న నాయకులతో సమన్వయంతో ముందుకు వెళ్తూ ప్రతి ఒక్క ఓటరును ఆప్యాయతగా పలుకరిస్తూ నాకు వచ్చిన ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న ఉద్దేశ్యంతో రోజురోజుకు ప్రచారాన్ని ఊపందిస్తూ ముందుకు వెళ్తున్నారు. గత 30 సంవత్సరాలుగా కడప నియోజకవర్గం మైనార్టీలకే ఆయా పార్టీలు పరిమితం చేయడంతో ఇతరులకు ఎటువంటి అవకాశం లేకుండా పోయింది. గత 30 సంవత్సరాలుగా పాలకులు కడప నియోజకవర్గాన్ని ఏకోణంలోనూ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెవెళ్లలేకపోయా రన్న విషయం ఓటర్లకు క్షుణ్ణంగా వివరిస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. మాధవిరెడ్డికి తెలుగుదేశంపార్టీ ఎన్నికల వేడికి ముందే సీటు కేటాయించడంతో పార్టీని ప్రతి ఓటరు దగ్గరకు తీసుకెళ్లడంలో ముందున్నారని చెప్పవచ్చు. అలాగే పార్టీ శ్రేణులను అందరినీ తనదైనశైలిలో కలుపుకుని



ప్రతి వార్డులో ఆయా నాయకుల సహకారంతో ప్రచారం సాగిస్తూ ప్రస్తుత అధికార పార్టీ కడప నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి చేయకపోవడం ఆయా పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. కడప నగరంలో అత్యధిక కూడళ్లలో ఇటీవల మరమ్మతులు పేరుతో ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారని ప్రజలకు వివరిస్తున్నారు. తాను తొలిసారిగా కడప నియోజకవర్గ బరిలో తెలుగుదేశం పార్టీ తరపున

4లో

# హ్యాట్రిక్ దిశగా అంజాద్‌బాషా

కడప బ్యూరో, మేజర్‌న్యూస్ : కడప నియోజకవర్గ వైఎస్ఆర్ సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.బి. అంజాద్‌బాషా హ్యాట్రిక్ దిశగా ఈ ఎన్నికలలో ముందుకు వెళ్తున్నారు. అధికార ప్రభుత్వంలో 5 సంవత్సరాలుగా డిప్యూటీ ముఖ్యమంత్రిగా ఉంటూ కడప నగరాన్ని వందలకోట్ల నిధులతో అభివృద్ధి చేశామని ఆ ధీమాతో ప్రజలను ఓట్ల రూపంలో మూడవసారి ఎమ్మెల్యేగా అవకాశమివ్వాలని ఓటర్లను కోరారు. ఆయన కడప నియోజకవర్గంలో ఇంటింటికి వెళ్లి ఓటర్లకు ఉన్న సమస్యలు అడిగి తెలుసుకుంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి రాష్ట్రానికి అన్ని విధాలా అభివృద్ధి సంక్షేమ పథకాలు అన్ని వర్గాల వారికి అందించడం జరిగిందనీ, తిరిగి అధికారంలోకి వస్తే ప్రజలకు మరింత చేరువై మెరుగైన సేవలు అందిస్తామని కడప నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని ఓటర్లకు వివరిస్తున్నారు. గత 30 సంవత్సరాలుగా కడప నియోజకవర్గం కంచుకోటగా ఉందనీ, ఇదే పరంపర కొనసాగించాలని ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న వైఎస్



ఆర్‌సిపిని ఆదరించాలని తనను మూడవ సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రచారంలో ముందుకు వెళ్తున్నారు. వైయస్ ఆర్‌సిపిలో ఉన్న నాయకులతో కలివిడిగా ఉంటూ అందరినీ కలుపుకుని వాడవాడలా ప్రచారం నిర్వహిస్తున్నారు. మళ్లీ వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఏర్పాటైతే అటు రాష్ట్రం, ఇటు కడప నియోజకవర్గం అభివృద్ధిలో ముందుంటాయని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు అమోదయోగ్యంగా ఉందని ఆ మేనిఫెస్టోను

4లో

# సైకిల్ గుర్తుకు ఓట్లు వేయండి



పెండ్లిమర్రి, మేజర్ న్యూస్: రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి పుత్త చైతన్య రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన తల్లి సరళమ్మ, భార్య శ్రీ చైతన్యఓటర్లను అభ్యర్థించారు. సోమవారంగంగన్నపల్లి, రాచ వారి పల్లె, మల్లయ్య పల్లె, వేలూరుపాడు తదితర గ్రామాలలో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఎస్పీ గంగిరెడ్డి, విశ్వనాధ్ రెడ్డి, రాజారెడ్డి, వడ్ల వాండ్ల పల్లె నాగమల్లారెడ్డి, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం తెలుగుదేశాన్ని గెలిపించాలి



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీని గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని తంబళ్లపల్లి టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి సతీమణి కల్పనా రెడ్డి కోరారు. సోమ వారం బి. కొత్తకోట నగర పంచాయతీ పరిధిలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను ఓటర్లకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ, బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లి నియోజకవర్గ పోల్ కోఆర్డినేటర్ కుడుం శ్రీని వాసులు, టీడీపీ మండల కన్వీనర్ నారాయణ స్వామి రెడ్డి, బి. కొత్తకోట పట్టణ అధ్యక్షులు బంగారు వెంకటరమణ, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎం డి మస్తాన్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుకుమార్, మాజీ ఎంపీటీసీ నాగలాంబిక, మాజీ ఉపసర్పంచ్ షమీవుల్లా, టీడీపీ నాయకులు గంజి మోహన్, కుడుం రంజిత్ కుమార్, వాల్మీకి కిట్టన్న, దేవుడు నాగరాజు, శీతోల్లపల్లి రెడ్డప్ప, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉమ్మడి పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తాం

### మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి



రామాపురం మేజర్ న్యూస్: జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. రాజంపేట బిజెపి పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకానాథ్ రెడ్డి కార్యకర్తలతో అన్నారు. స్థానిక రామాపురం లోని ద్వారకనాథ్ రెడ్డి స్వగృహం లో సోమవారం టిడిపి నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశానికి నల్లగుట్టపల్లి కసిరెడ్డిగారి పల్లి. గువ్వలచెరువు. రాచపల్లి. చిట్లూరు. హసనాపురం గ్రామాల నాయకులు. కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో రాయ చోటి నియో జకవర్గంలో తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి రాజంపేట బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థికి భారీ మెజార్టీతో ఓట్లు వేసి భారీ మెజార్టీ తో గెలిపిస్తారని ఆయన కార్యకర్త లను కోరారు. యువతకు విద్య. ఉద్యోగా. రాష్ట్ర అభివృద్ధి. పింఛన్లు పలు రకాల సంక్షేమం పథకాలు. విద్యార్థుల భవిష్యత్తు కావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే అన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ప్రజలు టిడిపి వైపు ముగ్గు చూపుతున్నారని అన్నారు. గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో చేసిన అరాజకాలు భూ అక్రమాలు ప్రజలపై అక్రమ కేసులు ప్రజలను భయపెట్టి భ బ్రాంతులకు గురిచేసిం దన్నారు. ఈ విషయాలన్నీ కూడా ప్రజల్లో నెట్టుకు పోయాయని ఈ వైఎస్ఆర్సిపి పాలన వద్దంటూ ప్రజలు తెలుగుదేశం పై ముగ్గు చూపుతున్నారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రాయచోటి ఎమ్మెల్యేగా రాంప్రసాద్ రెడ్డి రాజంపేట ఎంపీ అభ్యర్థిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిలను భారీ మెజారిటీతో ప్రజలు ఓటు వేసి గెలిపిస్తారన్నారు. ఈ కార్య క్రమంలో ఎస్ అంజనారెడ్డి. రామచంద్ర రెడ్డి సూరం శివారెడ్డి. శంకరయ్య. దేరెంగుల శ్రీనివాసులు. సిలేకాంపల్లి శివారెడ్డి. గోవిందరెడ్డి . ధర్మయ్య .హరిప్రసాద్. దుర్గాప్రసాద్. రెడ్డయ్య. పాపయ్య. రామాంజనేయులు. దేవయ్య. తిరుమల. తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో వైఎస్ భారతి, ఎంపి సతిమణి వైఎస్ సమత



వేంపల్లె మేజర్ న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా వేంపల్లె పట్టణంలో వైఎస్సార్‌సీపీ ప్రచారం జోరుగా సాగుతోంది. సోమవారం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా ఏపిఎండిసి డైరెక్టర్ సల్మా, ఎంపీటీసీ భారతి ఆధ్వర్యంలో సిఎం సతిమణి వైఎస్ భారతి, ఎంపి సతిమణి వైఎస్ సమత, శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతిమణి సునిత లకు శాలువతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి గండిరోడ్డు, గాంధీరోడ్డు, అమ్మవారిశాల వీధి, మెయిన్ బజార్, పాతపేట, కాపువీధి వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సాయంత్రం 4.30 గంటలకు మాజీ జడ్పీటీసీ, ఏపి సివిల్ సప్లయ్ సంస్థ డైరెక్టర్ షబ్బీర్ వలీ ఇంటి నుంచి ఎన్నికల ప్రచారాన్ని మొదలెట్టారు. ముందుగా వైఎస్ భారతి, వైఎస్ సమత, సింగారెడ్డి సునితలకు ఆహ్వానం పలికారు. అనంతరం అక్కడి నుంచి బండల ఉత్తన్న వీధి, ఇమామ్ నగర్, గొర్లమండల కాంప్లెక్స్, ఆర్ఎమ్ఎస్ వీధి, భరత్ నగర్, బిడాలమిట్ట, కాలేజీ రోడ్డు, శ్రీరామనగర్ తదితర ప్రాంతాల్లోని ప్రతి ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. అడుగడుగునా ప్రజలు వారికి ఆహ్వానం పలికారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సీపి పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి లకు తమ విలువైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి, జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆర్. శ్రీనివాసులు, ఎంపిపి ఎన్. లక్ష్మిగాయిత్రీ, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జయచంద్ర రెడ్డి కోసం జూనియర్ బాలకృష్ణ ప్రచారం



పెద్దమండ్యం, మేజర్ న్యూస్, ఏప్రిల్29 : పెద్దమండ్యం మండలం లో సోమవారం తంబళ్లపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి గెలుపు కోసం జూనియర్ బాలకృష్ణ (డూప్) ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లి నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డికి సైకిల్ గుర్తుపై (టీడీపీ) రాజంపేట పార్లమెంటు ఎన్‌డిఏ ఉమ్మడి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి (బీజేపీ) కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, గంగాధర్, తుమ్మల మహేశ్వర,జనసేన, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి ప్రభుత్వం రావాలి

### టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ రాష్ట్రంలో కుంటుపడిన అభివృద్ధి కొనసాగాలంటే టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మునిసిపాలిటీ పరిధిలోని 34వవార్డు దేవంగపేట ప్రాంతాల నందు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమం, భద్రత అందించడంతో పాటూ, రాష్ట్రంలో కుంటు పడిన అభివృద్ధి కొనసాగించాలంటే కేవలం టిడిపి అధికారంలోకి వచ్చి, చంద్రబాబు ముఖ్య మంత్రి అయితేనే సాధ్యమని వివరించారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ప్రయోజనకరమని తెలిపారు. ప్రజలు సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు చిట్టే వీరప్రతాప్ వుట్టి పవన్ కాటంవంశీ గిద్దలూరు విజయ్ మచ్చతరుణ్ కాటం వినోద్ జి వెంకట సుబ్బమ్మ సి రఘు ఎ.గిరి జి భూసి, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి వియస్ ముక్తియార్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జబీబుల్లా తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ వద్దిబాలుడు అమీర్ మాజీ సర్పంచ్ మార్తల లక్ష్మిరెడ్డి నాయకులు ఘంటశాల వెంకటేశ్వర్లు నల్లబోతుల నాగరాజు జనసేన నాయకులు జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి టీడీపీలో చేరిక



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నకిలీ రత్నాలను ఇక పై నమ్మబోమని అంబకపల్లె గ్రామస్తులు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. సోమవారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి బీటెక్ రవి, దేవిరెడ్డి సంజీవ్ రెడ్డి, లింగాల మండల కన్వీనర్ విశ్వనాథ రెడ్డి ఆధ్వర్యంలో లింగాల మండలం అంబకపల్లె గ్రామస్తులు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. బండి గంగాధర్ రెడ్డి, మీలిగ రామ్మోహన్‌లకు బీటెక్ రవి టీడీపీ కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ మాయమాటలు, మోసపూరిత హామీలను ఇకపై నమ్మబోమని అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాలు చాలా బాగున్నాయాన్నారు. పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి గెలుపు కోసం మా శాయశక్తుల కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో క్రిష్టిపాటి రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# అసెంబ్లీ బరిలో 11 మంది అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్, ఏప్రిల్ 29: తంబళ్లపల్లె నియోజకవర్గం సార్వత్రిక ఎన్నికల బరిలో 11 మంది అభ్యర్థులు పోటీపడు తున్నారని వారికి గుర్తులు సైతం కేటాయించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాఘవేంద్ర విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి కే సుజాతకు ఏనుగు గుర్తు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం ఎం చంద్రశేఖర్ రెడ్డికి హస్తం, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జయచంద్ర రెడ్డికి సైకిల్, వైయస్సార్ సిపి పార్టీ అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డికి సీలింగ్ ఫ్యాన్, జై భారత్ పార్టీ అభ్యర్థి పీట్ల అంజలికి బ్యాటరీ టార్చ్, భారతీయ జనసేన పార్టీ అభ్యర్థిడి జయచంద్ర రెడ్డికి పెన్ స్టాండ్, జి కృష్ణప్ప ఇండిపెండెంట్ అభ్యర్థికి క్యాప్సికం, వై ద్వారకనాథరెడ్డి స్వతంత్ర అభ్యర్థికి ఆపిల్, ఎన్ నరసింహులు ఇండిపెండెంట్ అభ్యర్థికి కత్తెర, పివి వెంకటరెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థికి కరెంటు స్తంభం, ఎం సురేష్ ఇండిపెండెంట్ అభ్యర్థికి చెప్పులు గుర్తులు కేటాయించినట్లు తెలిపారు.

# ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులను సన్మానించిన చేనేత నాయకులు



మదనపల్లె,మేజర్ న్యూస్ : రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డిలను నీరుగట్టువారిపల్లి చెందిన చేనేత విభాగం నాయకులు పురుం సహదేవ,నరసింహులు,గంగుల్ రెడ్డి,సుధాకర్, ఫిల్టర్ వాటర్ నూర్ భారీ గజమాలతో సన్మానించారు. సోమవారం మదనపల్లి పట్టణం, నీరుగట్టువారి పల్లెలోని ఆర్.ఆర్.కళ్యాణ మండపం నందు చేనేత విభాగం నాయకులు,చేనేత కార్మికులతో ఎంపీ మిథున్ రెడ్డి ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో వీరు ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులను మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా పురుం సహదేవ, నరసింహులు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఏర్పాటయ్యాక చేనేత రంగం పూర్వవైభవం సంతరించు కుందన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి గొప్ప రాజకీయ నాయకుడు అన్నారు. 10 సంవత్సరాలలో రాజంపేట పార్లమెంటు తోపాటు మదనపల్లి నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ గెలుపు కోసంచిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# పేదల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పేదల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అన్వర్ పేర్కొన్నారు. పోరుమామిళ్ల మండలంలోని గానుగపెంట పంచాయతీ పరిధిలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని షర్మిలమ్మను, విజయ జ్యోతిని గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ యొక్క పూర్తి అజెండా పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడడమే అని ఆయన పేర్కొన్నారు. సిపిఐ ఏరియా సహాయ పిడుగు మస్తాన్ ఓట్లను అర్థిస్తూ, ఇండియా కూటమి యొక్క ఆవశ్యకత దేశవ్యాప్తంగా అవసరమని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం,కాంగ్రెస్ కార్యకర్తలు కేశవ, చెన్నయ్య, వీరయ్య పాల్గొన్నారు.

## ఇవ్వాల్సింది కొండంత ఇచ్చింది గోరంత

### బిజెపి, ప్రాంతీయ పార్టీలపై మండిపడ్డ తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: విభజ నంతరం రాష్ట్రానికి బిజెపి తీరని అన్యా యం చేసిందని, రాష్ట్రానికి ఇవ్వాల్సింది కొండంత అయితే ఇచ్చింది గోరంత మాత్రమే అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. సోమ వారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ కేంద్రంలోని బిజెపి మోసగారి తనం, రాష్ట్రంలోని వైకాపా, టీడీపీల చేతగానితనం వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. రాష్ట్ర విభజన సంద ర్భంగా కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సీమాంధ్రకు మూడు వరాలిచ్చిం దన్నారు. ప్రత్యేకహెూదా, ప్రత్యేక ప్యాకేజీ, ప్రత్యేక ఆర్థిక సహాయం ప్రకటించిందన్నారు. ఈ మూడు వరాలు అమలై ఉండినట్లేతే సీమాంధ్ర స్వర్ణాంధ్ర అయిండేదన్నారు. దురదృష్టవశాత్తు కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలో టిడిపి, వైకాపా ప్రభుత్వాలు రావడం ఇవన్ని అమలుకు నోచుకోలేదన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి, వైకాపా, టీడీపీలను ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ధృవకుమార్ రెడ్డి, రామకృష్ణ, నరసింహారెడ్డి, అమర్, ఉత్తన్న, బాలం సుబ్బరాయుడు, రవి, శివ, బద్రీ తదితరులు పాల్గొన్నారు.

## షాజహాన్ బాషా, కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యం

### -20వ వార్డు కౌన్సిలర్ పి.తులసి రామకృష్ణ స్పష్టం



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఉమ్మడి పార్టీల మదనపల్లె ఎమ్మెల్యేగా షాజహాన్ బాషా, రాజంపేట ఎంపీగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిల గెలుపు కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తామని 20వ వార్డు కౌన్సిలర్ పచ్చిపాల తులసి రామకృష్ణ స్పష్టం చేశారు.వారి ఆధ్వర్యంలో 20వ వార్డులో ఉమ్మడి పార్టీల నాయకులు నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి షాజహాన్ బాషా హాజరయ్యారు. ముందుగా వార్డు కౌన్సిలర్ తులసి రామకృష్ణ జహాకు పూలమాల, శాలువాతో సన్మానించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్ల వైకాపా పాలనలో సామాన్య ప్రజలకు ఒరిగింది శూన్యమని, అరాచక ప్రభుత్వాన్ని సాగనంపే సమయం ఆసన్న మైందని ప్రజలకు పిలుపునిచ్చారు.అదేవిధంగా త్వరలో జరగబోవు ఎన్నికల్లో షాజహాన్ బాషా, నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిలను అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎస్.ఏ.మస్తాన్, పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకట్రమణా రెడ్డి, చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం, తెలుగు యువత జనరల్ సెక్రెటరీ ఎస్.బాబాజాన్, బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి),శీనా నాయక్,జీవి నాయుడు,బిజెపి పట్టణ అధ్యక్షుడు బర్నేపల్లి రవికుమార్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యల్లంపల్లి ప్రశాంత్,జర్మన్ రాజు,టిడిపి,జనసేన శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో వైసీపీ నుండి టిడిపిలో చేరిక



రామాపురం మేజర్ న్యూస్:- రోజురోజుకూ మారు తున్న రాజకీయ పరిణామా లతో వైసీపీని వీడి టిడిపిలోకి వరుస చేరికలు భారీగా జరు గు తున్నాయి. సోమవారం రామాపురం మండలం సురక వాండ్లపల్లె రాచపల్లి పంచా యతీలోని 35 కుటుంబాలు కుటుంబాలు సోమవారం టిడిపి రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు టిడిపిలో చేరిన వారిలో కుమ్మరపల్లి నుంచి కోటి రెడ్డి ఆధ్వర్యంలో రామిరెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, నాగ బసిరెడ్డి, రామాంజుల రెడ్డి , పురం రవి,భాస్కర, సుభహాన్,ఎన్ నాగబసి రెడ్డి, ప్రదీప్ రెడ్డి మరియు 23 కుటుంబాలు వైసిపి పార్టీని వీడు తెలుగుదేశం కండువా కప్పుకున్నారు. అలాగే

రాచపల్లి గ్రామం నుంచి 15 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రతి ఒక్కరినీ పేరుపేరునా ఆత్మీయంగా పలకరించి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఫోటో రైట్ అప్ కుమ్మరపల్లి రాచపల్లి గ్రామాల్లో 35 కుటుంబాలు వైసీపీని వదిలి రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో చేరారు

## తెలుగుదేశం పార్టీలో పలు కుటుంబాలు చేరిక



సిద్ధవటం,మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామ పంచా యతీలోని భాకరాపేట గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఇంటింటి ప్రచారంలో భాగంగా శనివారం రోజు నిర్వహించిన కార్యక్రమంలో రాజంపేట తెలుగు దేశం పార్టీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం సోదరుడు జానకిరామ్ పలు కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు నాయకత్వం ఎంతో అవసరమని, రానున్నది తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వమని, కూటమిలో భాగంగా ప్రవేశపెట్టిన పథకాలలో ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి తిరిగి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జనసేన పార్టీ నాయకులు అతిగారి కృష్ణ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ప్రజలు ఎప్పుడెప్పుడు ఎలక్షన్ వస్తుందా ఈ ప్రభుత్వానికి గద్దె దించుదామని ప్రజలు ఎదురుచూస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు కాడే శ్రీనివాసులు నాయుడు, స్థానిక సర్పంచ్ ప్రతినిధి తుర ప్రతాప్ నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు కాడే చెంచయ్య నాయుడు, రాజంపేట పార్లమెంటరీ నాయకులు పుత్త రామ చంద్రయ్య, ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి, బొడ్డే వెంకటరమణ, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు జనసేన నాయకులు బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టీడీపి కూటమి అభ్యర్థులను గెలిపించండి



సింహాద్రిపురం. మేజర్ న్యూస్: పల్లెలు ప్రగతికి పట్టుకొమ్మలు గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం టీడీపీ కూటమితోనే సాధ్య మవుతుం దని సింహాద్రిపురం మండల ఎన్నికల ప్రచారంలో మారెడ్డి జయ భరత్ రెడ్డి, మారెడ్డి రామ్ రెడ్డి, అజ్జుగుట్టు రఘునాథరెడ్డి అన్నారు. పులివెందుల నియో జకవర్గం సింహాద్రిపురం మండలంలోని అంకాలమ్మ గూడూరు గ్రామంలో వెలసిన అంకాలమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వ హించిన అనంతరం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా రాబోయే ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులు పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థిగా మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) ని, కడప పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా భుపేష్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమం లో సింహాద్రిపురం మండల టీడీపీ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## సుండుపల్లెలో తెదేపా రోడ్ షో

సుండుపల్లె మేజర్ న్యూస్ ఎన్నికలలో భాగంగా మండల కేంద్రమైన సుండుపల్లె లో తెదేపా ఆధ్వర్యంలో కూటమి పార్టీల నాయకులు అట్టహాసంగా రోడ్ షో నిర్వహించారు.రాజంపేట శాసనసభ తెదేపా అభ్యర్థి సుగవాసి బాల సుబ్రమణ్యం,పార్లమెంట్ అభ్యర్థి మాజీ ముఖ్య మంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి లకు మద్దతుగా సోమవారం చేపట్టిన రోడ్ షో కు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు,తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు స్వచ్ఛందంగా తరలి రావడంతో కూటమి నాయకులలో ఆనందం వ్యక్తమవుతోంది.తెదేపా చేపట్టిన రోడ్ షో సుండు పల్లె రాయవరం రోడ్ లో నీ బైరాగుట్ట సమీపం నుంచి రాయచోటి మార్గంలోని తెదేపా కార్యాలయం వరకు కొనసాగింది. ఈ రోడ్ షో ఆద్యంతం తెదేపా అభ్యర్థి బాల సుబ్రమణ్యం రోడ్డుకు ఇరువైపులా వున్న ప్రజలకు ,దుకాణ దారులు,మిద్దెలపై వున్న మహిళలకు,వాహనాలలో వెళ్లేవారికి అభివాదం చేస్తూ రోడ్ షో లో ముందుకు వెళ్లారు. రోడ్ షో ఆద్యంతం డప్పు శబ్దాలు, బాణా సంచా పేలుళ్లు ,తెదేపా జిందాబాద్ లతో కొనసాగింది.



## వైసీపీ వీడి టిడిపిలోకి భారీ చేరికలు



ములకలచెరువు, మేజర్ న్యూస్, ఏప్రిల్29 ములకల చెరువు మండలం సోంపల్లి పంచాయతీ అడవినాయనీ చెరువుపల్లికి చెందిన పలువురు వైసీపీ కుటుంబాలు టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చు కున్నారు. వచ్చిన వారిని జయచంద్ర రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తంబళ్లపల్లి నియోజక వర్గంలో అన్ని విధాల అభివృద్ధి పథంలో చెందడానికి విద్యావంతు డైన సమాజ సేవకుడైన జయ చంద్ర రెడ్డి నాయకత్వం సరైనదని భావించి వారి ద్వారా గ్రామీణ ప్రాంతాలలో యువతకు ఉపాధి అవకాశాలు పరి శ్రమలు ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటు అయ్యేఅవకాశాలు ఉన్నాయని ఆయనకు ఎన్నికలలో పనిచేసే ఎమ్మెల్యేగా గెలిపించేందుకు శాయి శక్తులకు కృషి చేస్తామని అన్నారు. టీడీపీలో చేరిన వారిలో వేమారెడ్డి నరసింహారెడ్డి పొత్తన్న వైయస్సార్ వార్డు మెంబర్ మండిపల్లి శ్రీనివాసరెడ్డి మల్లేపల్లి భువ నేశ్వర్‌రెడ్డి పూడు వెంకటరమణ మల్లికాందాశంకరప్ప జోరంగి ఆదినారాయణ రామకృష్ణ పూలు వెంకటేష్ రామానుజులు చేరారు.

## టిడిపిలోకి పలువురు నాయకులు చేరిక



కాశి నాయన మేజర్ న్యూ స్ : నియోజకవర్గంలోని కాశి నాయన మండలంలో పలు వురు బద్వేలు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ నియో జక వర్గ నాయకురాలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజక వర్గ యువ నాయకుడు రితీష్ కుమార్ రెడ్డి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న నాయకత్వంలో కాశి నాయన మండలంలోని వద్దమాన్ గ్రామంలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో కాశినాయన మండలానికి సంబంధించిన పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. కార్యక్రమంలో యువ నాయకుడు రీతీష్ కుమార్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న పార్టీలో చేరిన వారికి టిడిపి పార్టీ కండువాలు వేసి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ రంతు కాశినాయన మండల టిడిపి నాయకులు కార్యకర్తలు యువకులు, టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి డిఎల్‌ని కలిసిన కూనవారిపల్లి గ్రామస్తులు



ఖాజీపేట మేజర్ న్యూస్: మాజీ మంత్రి డీఎల్ రవీంద్రా రెడ్డిని ఖాజీపేట మండలం కూనవారిపల్లి పంచాయతీకి చెందిన కూనవారిపల్లె గ్రామ స్తులు సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సంద ర్భంగా డిఎల్ రవీంద్రారెడ్డిని పూలమాలవేసి శాలువతో సత్కరించారు. అనంతరం డిఎల్ రవీంద్రా రెడ్డి కూనవారిపల్లె గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే సార్వత్రిక ఎన్ని కలలో తెలుగుదేశం పార్టీకి గ్రామస్తులంతా మద్దతు ఇవ్వాలని మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్ట సుధాకర్ యాదవ్ ను గెలిపించుకోవాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో మామిళ్ళ కృష్ణారెడ్డి, రెడ్డిరి వెంకటసుబ్బారెడ్డి, ప్రతాప్ రెడ్డి, సుబ్బారెడ్డి, వెంకారెడ్డి, దాసరి రామసుబ్బయ్య, నరసయ్య పాల్గొన్నారు.

## నేల కూలిన వైయస్సార్ విగ్రహం



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని స్థానిక కదిరి రింగ్ రోడ్డులో గల వైయస్సార్ విగ్రహం సోమవారం అకస్మాత్తుగా కూలిపోవడం జరి గింది. పులివెందుల పట్టణ అభివృద్ధిలో భాగంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలను ప్రతిబింబించేలా తన తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను పులివెందుల పట్టణంలోని రింగ్ రోడ్డులో పలుచోట్ల ఏర్పాటు చేశారు. వీటిని సీఎం జగ న్మోహన్ రెడ్డి చేతుల మీదుగా 24-12-22 వ తేదీ ప్రారంభించారు. వీటిని నిర్మించి కనీసం రెండేళ్లు కూడా పూర్తవకుండానే కదిరి రింగ్ రోడ్‌లో ఏర్పాటు చేసిన వైయస్సార్ విగ్రహం కూలిపోవడం పట్ల పట్టణ ప్రజలు ఒకింత ఆశ్చర్యానికి గురవుతున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తండ్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఈ విధంగా తూతూ మంత్రంగా నిలబెట్టి చేతులు దులుపుకోవడం ఏమిటంటూ చర్చించుకుంటున్నారు.

# రాజు గారి వ్యూహాలు అదుర్స్

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : ఆయనకు అధిష్టానం వద్ద టిడిపికి నమ్మకస్తుడని, మంచి నాయకుడని, ఏదైనా పని చెబితే అది పూర్తి చేస్తా రని మంచి పేరు ఉంది. రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి టికెట్ కూడా ఆఖరి నిమిషం వరకు ఆయనకు దక్కుతుందని సమాచారం ఉంది. అయితే అనుకోని ఈక్వేషన్ల వలన ఆయనకు దక్కాల్సిన సీటు వేరొకరికి వెళ్లి పోయింది. అయినా 24 గంటలు గడవకముందే నియోజకవర్గ మండల అధ్యక్షులను పిలి పించుకుని పార్టీ సూచించిన అభ్యర్థికి ప్రతి ఒక్కరు పని చేయాలని, పార్టీ గెలు పుకు కృషి చేయాలని, తామంతా అండగా ఉంటామని భరోసా ఇస్తూ ప్రస్తుతం టిడిపి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంకు అండగా నిలుస్తూ గ్రామ గ్రామాన బ్రహ్మరథం పట్టేలా పక్కా వ్యూహాలతో టిడిపి అభ్యర్థి గెలుపు కోసం నిరంతరం పనిచేస్తున్నారు. ప్రస్తుతం జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించి ఉన్నా, జిల్లా లో అన్ని నియోజకవర్గాల కంటే రాజంపేట నియోజకవర్గంలోని ఎక్కువగా పర్యటిస్తూ, సుగవాసి గెలుపు తనకు ఎంత ముఖ్యమో అనేలా నిరంతరం పనిచే స్తున్నారు. ప్రతిరోజు కార్యకర్తలు నాయకులతో గ్రామాలలోని పరిస్థితిని, వారు తీసుకోవాల్సిన చర్యలను తెలియజేస్తూ, భవిష్యత్తులో వారికి భరోసా కల్పించేలా మాట్లాడి రాజంపేటలో టిడిపి బలోపేతానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు. టిడిపి రాష్ట్రవ్యాప్తంగా విజయం సాధిస్తేనే, టిడిపిని నమ్ముకున్న నాయకులకు, కార్యక ర్తలకు, సామాన్య ప్రజలకు కూడా మంచి జరుగుతుందని అందుకే వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలే ముఖ్యంగా టిడిపి నుంచి ఎవరి పోటీ చేసిన వారు సొంత అన్నదమ్ములు గానే భావించి వారి గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలియజేయడం చూస్తుంటే, ఇలాంటి వ్యక్తులే టిడిపికి కావాల్సింది అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

**పోల్ మేనేజ్మెంట్ పై ప్రత్యేక దృష్టి**

మే 13వ తేదీన జరిగే పోల్ మేనేజ్మెంట్ పై చమర్తి ప్రత్యేక దృష్టి సారించా రు. రాజంపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలోనూ టిడిపి తరఫున బల మైన ఏజెంట్లు ఉంచి ఎక్కడ అవకతవకలు జరగకుండా చూడగలిగితే టిడిపి గెలుపు నల్లేరు మీద నడకేనని ఆయన కార్యకర్తలకు సూచిస్తున్నారు. ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమకు తెలియజేయాలని, తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, రాజంపేట నియోజకవర్గంలో వైసీపీ ఓటమి ఖాయం అయిందని, కాబట్టి వారు ఎటువంటి చర్యల కైనా పాల్పడతారని, అందుకే పోల్ మేనేజ్మెంట్ విషయంలో ప్రతి ఒక్క టీడీపీ నాయకులు, కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేయాల ని, రాజంపేటలో టిడిపి అభ్యర్థి గెలుపు ఇక్కడి ప్రతి నాయకుని, కార్యకర్త గెలు పుగా చూడాలని మన వెనుక కూటమిలోని అగ్ర నాయకులందరూ ఉన్నారని,




కావున అందరి సహకారంతో 13వ తేదీ జరిగే పోలింగ్ విజయవంతం చేసి సుగవాసి బాలసుబ్రహ్మణ్యం అఖండ మెజార్టీతో గెలిపిస్తే పనిచేసిన ప్రతి నాయకుడు కార్యకర్తకు గౌరవం ఉంటుందని ఆయన ప్రతిరోజు నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తున్నారు.

**టిడిపి అభ్యర్థి గెలిచే వరకు విశ్రమించేది లేదు**

రాజంపేటలో టిడిపి అభ్యర్థి విజయం సాధించే వరకు విశ్రమించేది లేదని, పోలింగ్ ముగిసే వరకు ప్రతి నాయకుడు కార్యకర్త కష్టపడి పని చేయా లని, కూటమి నాయకులు కార్యకర్తలను కూడా కలుపుకొని పోయి మంచి మెజార్టీతో విజయం సాధించేలా కృషి చేయాలని టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పిలుపునిచ్చారు. రాజంపేట కు జరిగిన అన్యాయాన్ని తిరిగి న్యాయబద్ధంగా పొందాలంటే కూటమి అభ్యర్థిని గెలిపించి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని, జిల్లా కేంద్రం కావాలన్న, మెడికల్ కాలేజ్ కావాలన్నా, రైల్వే స్టేషన్ లో అన్ని రైలు నిలవాలన్న, ప్రతి ఒక్కరు సంతోషంగా జీవించాలన్న , కార్యాలయాలు తిరిగి రాజంపేటకు రావాలన్న కూటమి అభ్యర్థి తరఫున నిలబడిన టిడిపి అభ్యర్థి గెలుపు సాధిస్తేనే ఇవన్నీ సాధ్యమవుతాయని ఆయన తెలియజేశారు. రాజంపేటకు అన్యాయం చేసిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని భారీ మెజార్టీతో ఓడించి టిడిపికి పట్టం కట్టాలని, అప్పుడే రాజంపే ట ప్రజల అభివృద్ధి సాధ్యమవుతుందని, కావున ప్రతి ఒక్కరూ టిడిపికి ఓటు వేసి గెలిపించాలని, ఏప్రిల్ 13న ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుపై ఓటేయాలని ఆయన కోరారు.

# ఎన్డీఏ కూటమి విజయం

మొదటి పేజీ తరువాయి



అనంతరం మీడియా సమావేశంలో బీటెక్ రవి మాట్లాడుతూ 2024 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం తథ్యమని వైకాపా చిత్తు చిత్తుగా ఓడిపోయడం ఖాయమని వైకాపా పార్టీ వాళ్లు విడుదల చేసిన మ్యానిఫెస్టో అటర్ ఫ్లాప్ అయిందని ఎద్దేవా చేశారు. ఏది ఏమైనా ఈసారి ప్రజలు తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని రవి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ భాషా, తూగుట్ల మధుసూదన్ రెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, షేక్ ఖాసీం వల్లి, మద్దూరు వెంకట్రామిరెడ్డి, కొమెర నాగరాజు, రంగాపురం సుబ్బారెడ్డి, జాఫర్, గంగాధర్ రెడ్డి, రహమతుల్లా, అజమతుల్లా, షేక్ సమద్, జనసేన ఉమర్, నాగిన్ భాషా, సాయి, చిన్న, బాబావల్లి, సంజీవ, సాతుపాటి శ్రీను, అమర్నాథ్ రెడ్డి, రఘు, అమీర్ భాషా, లక్ష్మీదేవి, హరిప్రియ, రమీజా తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ జనసందోహం మధ్య రోడ్ షో



పోరుమామిళ్ల, మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన బైక్ ర్యాలీ మరియు రోడ్ షో లో విజయవంతం అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ అవినాష్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధా మరియు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి లు హాజరయ్యారు. మొదటగా స్థానిక హోలీ రోసరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు దాదాపు వందల సంఖ్యలో ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ నుండి గాంధీ బొమ్మ వరకు భారీ జన సందోహం మధ్య కోలాహలంతో రోడ్ షో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం వర్గానికి జగనన్న కోట్ల రూపాయల నిధులను కేటాయించి అభివృద్ధి పథంలో నడిపించారన్నారు.సంక్షేమం అభివృద్ధి జగనన్నకు రెండు కళ్ళు లాంటివని, జగనన్న ప్రభుత్వ హయాంలో చెప్పిన హామీలను 99% అమలు చేశారన్నారు. విద్య వైద్య రంగానికి అధిక నిధులు కేటాయించి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. చంద్రబాబు చెప్పే అబద్ధపు హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వాటిని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దన్నారు. మే నెల 13వ తేదీన జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్న డాక్టర్ సుధా మరియు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అవినాష్ రెడ్డి లను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, గురు మోహన్, బద్వేల్ నియోజకవర్గ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి అదనపు సమన్వయకర్త విశ్వనాథరెడ్డి, జడ్పిటిసిలు ఎంపీపీ లు సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ దిశగా అంజాద్‌బాషా

మొదటి పేజీ తరువాయి



తూ.చ తప్పకుండా పాటిస్తామని అందులో పొందుపరిచిన అంశాలన్నిం టినీ అధికారంలోకి వచ్చిన అనంతరం అమలు చేస్తామని ఓటర్లకు తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో అనేక సంక్షేమ పథకాలు ఇంటిముంగిటికి తీసుకుని వచ్చి ప్రతిసామాన్య కుటుంబా నికి అందించిన ఏకైక ప్రభుత్వమన్నారు. ఇటువంటి అభివృద్ధి ప్రతి ఓటరు కోరుకుంటున్నారనీ, జరగనున్న ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపికి అవకాశం ఇచ్చి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని ఓటర్లను కోరారు.

# ఉచితంగా మజ్జిగ పంపిణీ

సిద్దవటం, మేజర్‌న్యూస్: సిద్ద వటం మండలం కడప చెన్నై నేష నల్ హైవే ఉమామహేశ్వర ఆల యం ట్రస్టు అధినేత బాబు సోమవారం, హైవే రోడ్డుపై వెళు తున్న వాహనదారులకు, ప్రయాణి కులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ సందర్భం



గా ఉమామహేశ్వర ట్రస్ట్ అధినేత బాబు మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రత దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులకు వడదెబ్బ, నివారించుటకై ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టామని ఆయన అన్నారు. ద్విచక్ర వాహనం లో వెళ్లే వాహనదారులు ప్రతి ఒక్కరూ ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తగా వెళ్లాలని ఆయన అన్నారు.

# గెలుపే లక్ష్యంగా మాధవి రెడ్డి

మొదటి పేజీ తరువాయి



అభ్యర్థిగా ఉన్నాననీ, అందరూ ఆదరించి తనను గెలిపించాలని తద్వారా కడప నియోజకవర్గానికి అత్యధిక శాతం నిధులతో అభివృద్ధి దిశగా ముం దుకు వెళ్లనున్నట్లు ప్రచారంలో ఓటర్లకు వివరిస్తున్నారు. 30 సంవత్సరాల పాలకుల చేతిలో కడప నియోజకవర్గం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదనీ, కేవలం అధికారపార్టీ నాయకుల ఆస్తులను పెంచుకోవడంలో ముందుకు న్నారని కబ్జాలకు పాల్పడి సామాన్యుల ఆస్తులను కైవసం చేసుకోవడం చొరవ చూపిస్తున్నారని అనేకమార్లు అధికారులు తప్పిదాల కారణంగా విధుల నుంచి తప్పించినా నాయకుల ప్రోద్భలంతో తిరిగి అదే స్థానాల్లో కొనసాగుతుండడం పాలకుల అసమ్మతికి నిదర్శనమని తెలియజేశారు. కావున కడప నియోజ కవర్గం అభివృద్ధి చెందాలంటే మార్పు రావాలనీ, అది ఓటు అనే ఆయుధం తోనే సాధ్యమని ఓటర్లు గమనించి తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలవాలని కోరారు.

# ఎన్డీఏలోకి వలసలు



యర్రగుంట్ల మేజర్‌న్యూస్: పంచాయతీ పరిధిలో 8వ వార్డు లోని మల్లు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్డీఏ జమ్ములమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారా యణ రెడ్డి సమక్షంలో కూటమి బాటలో చేరారు. వారందరికీ పార్టీ కండు వాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాలనీలోని సమస్యలు పూజ తప్ప కుండా నెరవేరుస్తామని ఆదినారాయణ రెడ్డి హామీ ఇచ్చారు.

# గెలుపే ధ్యేయంగా దూసుకెళ్తున్న కాంగ్రెస్ అభ్యర్థి విజయజ్యోతి



కలసపాడు మేజర్ న్యూస్ : జాతీయ కాంగ్రెస్ పార్టీ బద్వేలు నియోజక వర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్ డి విజయ జ్యోతి గెలుపే ధ్యేయంగా నియోజక వర్గంలోని అన్ని మండలాలలో పార్టీ ముఖ్య నాయకులు కార్య కర్తలు ప్రజా ప్రతినిధులు ప్రతి మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రచార పోరు నియోజకవర్గం లోని కలసపాడు కాశీనాయన పోరుమామిళ్ల బి కోడూరు గోపవరం బద్వేలు అట్లూరు మండలాలలో నియోజక వర్గ స్థాయి నాయకత్వంతో ప్రతి మండలంలో గ్రామపంచాయతీ గ్రామ వార్డు స్థాయిలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. కాంగ్రెస్ పార్టీ అధిష్టాన నిర్ణయం సూచనల మేరకు ప్రతి మండలంలో ఆయా గ్రామ స్థాయిలలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ గతంలో చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రాజెక్టులు కార్యాలయాలు ఉపయోగకరమైన అన్ని అభివృద్ధి పనులపై విశదీకరిస్తూ బద్వేలునియోజక వర్గము లోని ప్రతి ఒక్కరిని కలసి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని బద్వేల్ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి ఎన్ డి విజయ జ్యోతి ని, కడప పార్లమెంట్ అభ్యర్థి పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తు న్నామని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తెలిపారు. బద్వేల్ నియోజకవర్గం లో గతంలో 2014 ఎన్నికలలో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన ఎండి విజయ జ్యోతి పోటీ చేసి వైసిపి అభ్యర్థి తిరివీధి జయ రాములు పై పోటీ చేసి అతి తక్కువ ఓట్లతో ఓడిపోయారు. అనంతరం తెలుగుదేశం పార్టీ లో చురుకైన పాత్ర పోషిస్తూ న్నందున అప్పటి తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం ఆంధ్రప్రదేశ్ యోగివేమన విశ్వవిద్యాలయం డైరెక్టర్ గా ఎన్ డి విజయ జ్యోతినీ నియమించారు. అప్పటి నుంచి రాజకీయాలలో చురుకైన పాత్ర పోషిస్తూ ఉన్నారు ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలలో ఎన్ డి విజయ జ్యోతిని జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా బద్వేల్ బరిలో నిలిచారు ఈ సందర్భంగా బద్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేందుకు ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆశీస్సులతో కడప జిల్లా పార్టీ అధ్యక్షుడు గుండ్లగుంట శ్రీరాములు నాయకత్వంలో ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ఏకమై నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేసేందుకు కృషి చేస్తున్నామని పార్టీ వర్గాలు వివరించాయి.

# వరద సమక్షంలో వైసిపి నుండి టీడీపిలో 150 కుటుంబాలు చేరిక



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ మండల పరిధిలోని శంకరాపురంలో సోమ వారం సాయంత్రం ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి కడప ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి సమక్షంలో వైసిపి నుండి తెలుగుదేశంపార్టీలో చేరిన మార్కెటుయార్డు మాజీ చైర్మన్ రామిరెడ్డి మారుతీ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో 150 కుటుంబాలు పార్టీలో చేరిన ధనిరెడ్డి ప్రసాద్ రెడ్డి, ధనిరెడ్డి సుబ్బారెడ్డి, యత్తపు రాము, యత్తపు హరినాధరెడ్డి, లక్కిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, కుటుంబాల నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, బచ్చల వీరప్రతాప్ రెడ్డి, మండల కన్వీనర్ బోడేల బాబుల్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీలు బచ్చల పుల్లయ్య చదిపిరాళ్ల నారాయణరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి , పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జబీబుల్లా కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి నాయకులు చదిపిరాళ్ల వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# విస్తృతంగా వాహనాలు తనిఖీ

సిద్ధవటం,మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం కనుములోపల్లి కడప చెన్నై జాతీయ రహదారి చెక్ పోస్ట్ వద్ద సోమవారం ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం రాజు,మండల ఎస్సై పెద్ద ఓబన్న ఎన్నికలలో భాగంగా విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం రాజు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక, ఎలక్షన్ దృష్టిలో పెట్టుకొని కడప జిల్లా ఎస్పీ ఆదేశాలతో, డీఎస్పీ ఉత్తర్వులు మేరకు వాహనాల్లో అక్రమ మద్యం, డబ్బు తరలిపోకుండా వాహనాలు తనిఖీ చేస్తున్నామని ఆయన అన్నారు ఎలక్షన్ ప్రశాంతంగా జరగడానికి అందరూ సహకరించాలని సూచించారు.

# మంచి చేసిన వారికే ఓటేయండి

## ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ప్రజలకు మంచి చేసిన వారికే ఓట్లు వేసి మద్దతు తెలపాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన స్థానిక వైఎంఆర్ కాలనీలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రొద్దుటూరు ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓట్లేయాలని సూచించారు. మరో 14 రోజుల్లో ఎన్నికలు సమీ పిస్తున్నాయని, ఈ తరుణంలో ఓటర్లు రాజకీయ నాయకుల ప్రకటనలు, వాస్తవ పరిస్థితులను ఆలోచించి, రానున్న 5 సంవత్సరాలు వారికి సంక్షేమం, అభివృద్ధి, శాంతి భద్రతలు అందించే పార్టీకి ఓట్లేయాలని, లేనిపక్షంలో భారీ మూల్యం చెల్లించక తప్పదని తెలిపారు. ప్రజలు రాజకీయ నాయకుల మాటల్లో నిజానిజాలు గమనించాలని, వాస్తవాలను పరిగణలోకి తీసికొని, నిజాయితీ, న్యాయం కలిగిన వ్యక్తికే మద్దతు తెలపాలని వివరించారు. ఆదివారం టిడిపి నాయకులు ఆర్యవైశ్యులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి, అంతకుముందు వారిపై ప్రచురితమైన కరపత్రానికి వివరణ ఇవ్వాలని ఆర్య వైశ్య ప్రముఖులు కోరడంతో టిడిపి అభ్యర్థి నంద్యాల వరద రాజుల రెడ్డి కుమారుడు నంద్యాల కొండారెడ్డి అందులో చాలా వరకు అంగీకరించారని గుర్తు చేశారు. వరదరాజులరెడ్డి ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా గెలిస్తే పాలన ఆయన తనయుడు కొండారెడ్డి చేతుల్లోకి వెళ్తుందని, కొండారెడ్డి మనస్తత్వం తెలిసిన వ్యక్తిగా తాను ప్రజలకు అశాంతి యుత వాతావరణాన్ని, దాడులు చేసే వ్యక్తులకు అధికారం ఇవ్వరాదని వివరించారు. కావున ప్రజలు గమనించి అరాచకాలు, స్వేచ్ఛ, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వాతావరణం సృష్టించే వారికి అధికారం రాకుండ చూడాలని సూచించారు.

# ఉద్యోగాలు కావాలంటే బాబు రావాలి



లక్కిరెడ్డిపల్లె,మేజర్ న్యూస్ జాబు కావాలంటే బాబు రావాలనీ రాయ చోటి టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలియజేశారు. సోమ వారం లక్కిరెడ్డిపల్లె మండలములో ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డితో కలిసి ఆయన ప్రచారం ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఎన్‌డీఏ కూటమి గెలిస్తేనే ఈ రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని టీడీపి అభ్యర్థి రామ్ ప్రసాద్ రెడ్డి కి సైకిల్ గుర్తుకు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కి కమలం గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజర్తుతో గెలిపించాలని రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు రావాలని వారన్నారు. మాజీ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ఒకవైపు పరిపాలన విధానం ఒకవైపు రెండు కూడా సమానంతో ప్రయాణిస్తే రాష్ట్ర అభివృద్ధి తోడ్పడుతుందని వారన్నారు. కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు షఫీ నాయక్, సుదర్శన్ బాబు ,బషీర్ జై చంద్రారెడ్డి, జయరాం, ఆరిఫ్, వెంకటరమణ మూగి రమణ ,అగ్రహారం ఆంజనేయులు, మద్దిరేవుల అంజి, మెడికల్ స్టోర్ రవి పాల్గొన్నారు.

# జోరుగా కూటమి ప్రచారం



పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండలంలో కూటమి నాయకులు జోరుగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అప్పయ్య రాజు పేట గ్రామ పంచాయతీ లో రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపనంద రెడ్డి ఆధ్వర్యంలో రైల్వే కోడూరు ఉమ్మడి ఎన్డిఏ కూటమి జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్‌ని గెలి పించడం కొరకు ప్రచారం చేయడం జరిగిందనీ,ఈసారి రైల్వేకోడూరు నియో జకవర్గంలో కూటమి అభ్యర్థి గెలుపు ఖాయమని వారు తెలియజేశారు. కార్య క్రమంలో పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆరే సుధా కర్ నాయుడు, ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రయ్యానాయుడు, ఈశ్వరయ్య నాయుడు, తెలుగు మహిళలు అనితదీప్తి, వాణి శంకర్, మెహతాజ్ బేగం, జాకీరియా,జనసేన నాయకులు వెంకటరమణ, మణి, రాయుడు, చెంగయ్య, రామకృష్ణయ్య, మల్లి, టిడిపి, జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు

# మందా శీనుతో సుగవాసి భేటీ



రాజంపేట మేజర్ న్యూస్ : టీడీపీ సీనియర్ నాయకులు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులుతో సోమవారం టీడీపీ రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాల సుబ్రహ్మణ్యం భేటీ అయ్యారు. మన్నూరులో మందా శీను నివాస స్థలం వద్ద సుగవాసి భేటీ అయ్యారు. మందా శీను ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి మేళ తాలాలతో మన్నూరు గ్రామస్థులు సుగవాసికి ఘనంగా ఆహ్వానం పలికారు. మహిళలు హారతి పట్టి సుగవాసిని పూలమాల, శాలువాతో మందా శీను ఘనంగా సన్మానించారు. తాను ఎన్నటికీ తెలుగు దేశం పార్టీ విధేయుడినే నని., ఈ ఎన్నికల్లో దళిత ఓటు బ్యాంకు పక్కకు పోకుండా కూటమి అభ్యర్థి సుగవాసిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా మందా శీను తెలియజేశారు. పార్టీ కోసం నిజాయితీగా పనిచేసే మంద శీనుకు పార్టీ అధికారంలోకి రాగానే సముచిత స్థానం కల్పించడం జరుగు తుందని సుగవాసి బాల సుబ్రమణ్యం హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు డి ఆర్ ఎల్ మణి, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్.వి.రమణ, కౌన్సిలర్ తుపాకుల అశోక్ కుమార్, దొంతం శివ, గుణకల చిన్న, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# నీరుగట్టువారిపల్లె వాసులతో తనది విడదీయరాని అనుబంధం

## రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పిలుపు



మదనపల్లె,మేజర్ న్యూస్ : చేనేత రంగాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చేనేత కార్మికులు అండగా నిలవాలని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మదనపల్లి పట్టణం,నీరుగట్టువారిపల్లెలోని ఆర్.ఆర్.కళ్యాణ మండపం నందు చేనేత నాయకులు, చేనేత కార్మికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, జడ్పీటిసి ఉదయ్ కుమార్, ఏపీఎండిసి చైర్ పర్సన్ షమీం అస్లాం, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా,వ్యవసాయ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, తొగట కార్పొరేషన్ డైరెక్టర్ శీలం రమేష్ రమణమ్మ,కురబ కార్పొరేషన్ డైరెక్టర్ దండు రామాంజులు,మున్సిపల్ చైర్ పర్సన్ మనూజా రెడ్డి, జెసిఎస్ ఇంచార్జ్ అనంత మునిశేఖర్,క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు బోనాసి జాన్ బాబు,కౌన్సిలర్లు వెంకట శివారెడ్డి,ఎస్.వి.రమణ,రామిశెట్టి శివయ్య,ఎం.వి.రమణ,భాను ప్రకాష్, శ్రీనివాసులు,రామకృష్ణారెడ్డి,యువ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, తట్టి నాగరాజు రెడ్డి,తట్టి వేణుగోపాల్ రెడ్డి,శ్రీ చందు,పురుం సహదేవ,నరసింహులు,మాజీ సైనికుడు చిప్పిలి మల్లికార్జున్ రెడ్డి,నల్లచెరువు బాషా,హేమంత్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఇదేళ్ల పాలన కాలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. చేనేత కార్మికుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని మగ్గం యజమానులు, చేనేత కార్మికులకు నేతన్న నేస్తం పథకం అమలు చేసి ఏడాదికి రూ.24 ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారని కొనియాడారు. నీరుగట్టువారి పల్లి టిడిపికి కంచుకోటగా ఉండేదని,ప్రస్తుతం వైసిపికి అడ్డగా మారిందన్నారు.33,34,35 వార్డులలో అత్యధిక మెజారిటీ రావడమే ఇందుకు నిదర్శనమన్నారు.నీరుగట్టువారిపల్లి పట్టు చీరలకు ఓ బ్రాండ్ ఇమేజ్ తీసుకొస్తామన్నారు. ప్రస్తుతం మేనిఫెస్టోలో నేతన్న నేస్తం ఆర్థిక సాయాన్ని పెంచడం జరిగిందన్నారు. మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ ఎంతో మంచి వ్యక్తి అని,ప్రజలకు మంచి చేస్తాడని త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఆయనను,ఎంపీగా తనను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# సత్తాలేని సంక్షేమ పథకాలతో సాధించేమి లేదు

## వృద్దులకు, వితంతువులకు జులై నెలలో ఒకే సారి పెన్షన్ ఏడు వేలు అందిస్తాం.!!

## కూటమి పార్టీ అభ్యర్థి కిషోర్ కు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్న ప్రజలు...!!!



కె.వి.పల్లి, మేజర్ న్యూస్: వైసీపీ మ్యానిఫెస్టోలో ప్రవేశ పెట్టనున్న సత్తాలేని సంక్షేమ పథకాలతో సాదించేది ఏమిలేదని గతంలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయని జగన్మోహన్ రెడ్డికి ప్రజలు నమ్మి ఓట్లు వేసి పరిస్థితి లేదని, తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ టీడీపీ, బిజెపి, జనసేన కూటమి ఎమ్మెల్లే అభ్యర్థి. నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కె.వి. పల్లి మండలంలోని సొరకాయల పేట గ్రామం, మిన్నం రెడ్డిగారి పల్లి, గోరంట్ల పల్లి, మారెళ్ల, వగళ్ల, నారమాకులపల్లి, తదితర ప్రాంతాల్లో బాబు షూరిటీ-భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని ప్రచారం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ వ్రద్దాపకులు, వితంతువులకు మూడు వేలు పెన్షన్ ఇస్తానన్న జగన్మోహన్ రెడ్డి సంవత్సరానికి 250 చొప్పున ఐదేళ్లకు విడతల వారీగా ఇచ్చారన్నారు. కొత్తగా మ్యానిఫెస్టోలో ఐదు వందలు పెంచుతూ రెండు విడతలుగా ఇస్తానని అదే తంతు మొదలు పెట్టారన్నారు. దుల్హన్ పథకం, పెళ్లికానుక లాంటి పథకాలకు మరొక్క సారి 10వ తరగతి విద్యార్హతపెట్టి పేదలకు మోసం చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. మద్యం రద్దు చేసి ఓట్లు అడుగాతానన్న జగన్ నాసి రకం మద్యం ఏరులై పారిస్తూ పేదలు, రోజు వారీ కార్మికుల జీవితాలు సర్వనాశనం చేస్తున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో కూటమి పార్టీ అధికారంలోకి రాగానే ఏప్రిల్ నెలనుండి వెయ్యి రూపాయలు పెంచుతూ జులై నెల్లో ఒకే సారి ఏడు వేలు అందిస్తూ ప్రతి నెల నాలుగు వేలరూపాయలు ఇంటివద్దకే చేరుస్తామన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే ఎలాంటి నిబంధనలు లేకుండా కులమతాలకు అతీతంగా అర్హులైనవారందరికి దుల్హన్ పథకం, పెళ్లికానుక లాంటి పథకాలు అందరికి అంద జేస్తామని అన్నారు. కూటమి పార్టీల ఎమ్మెల్లే అభ్యర్థి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. అందులో భాగంగానే రోజురోజుకు వైసీపీ నుండి వలసలు జోరుగా ఊపందు కొంటున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, త్రాగునీరు లాంటి అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతామని అన్నారు. రాజంపేట పార్లమెంట్ కూటమి ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్లే అభ్యర్థి కిషోర్ కుమార్ రెడ్డి గెలుపు తథ్యం అంటూ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గోరంట్లపల్లి గ్రామ సర్పంచ్ మొడెం కృష్ణయ్య, జనసేన పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు బెజవాడ దినేష్. చింత గింజల అశోక్, జనసేన పార్టీ కె.వి. పల్లి మండల అధ్యక్షుడు తిరుపతి మహేష్, మినం రెడ్డి గారి పల్లి వాసి ఈ వెంకటరమణ (గాండ్ల పల్లి) పలువురు యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యురేనియంలో ఎస్ఎంఎస్ సిబ్బంది రక్తదానం




వేముల. మేజర్ న్యూస్: వేముల మండలం యురేనియం ప్రాజెక్టులోని ఎస్ ఎం ఎస్ కంపెనీ దివంగత చైర్మన్ అభయ్ సంచేటి జయంతి సందర్భంగా సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశా రు. ఈ రక్తదాన శిబిరాన్ని ఎస్ ఎం ఎస్ కంపెనీ చీఫ్ విజిలన్స్ ఆఫీసర్ ఖలీల్ సౌదాగర్, ప్రాజెక్ట్ హెడ్ డి కె చౌదరి, డాక్టర్ వైయస్ఆర్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ విగ్నేష్, పథాలజీ హెచ్ఓడి డాక్టర్ వరలక్ష్మి,రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేవతి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా 100 మంది పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేసిన ఎస్ ఎం ఎస్ అధికా రులు, ఉద్యోగులు తదితర సిబ్బందిని ప్రశంసా పత్రాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఖలీల్ సౌదాగర్ మాట్లాడుతూ ప్రాణా పాయ స్థితిలో ఉన్న వారికి ప్రాణదానం అంటే అది రక్తదానం తో మాత్రమే సాధ్యం అని, కావున 18 సంవత్సరాలు నిండి 60 సంవత్సరాల వయసు వరకు ఆరోగ్యంగా ఉన్న ప్రతిఒక్కరు రక్తదానం చేసేకి అర్హులే అని, ప్రతి 4 నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వలన గుండెపోటు, రక్తపోటు లాంటివి దరికి చేరవని యువతకు ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమం డాక్టర్ వైయస్ఆర్ మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ డాక్టర్ రమణయ్య,డాక్టర్ కేశవ్, డాక్టర్ షరీఫ్, డాక్టర్ మేఘన, డాక్టర్ శంకర్ రెడ్డి, డాక్టర్ మహేష్,ఎస్ ఎం ఎస్ అసిస్టెంట్ మేనేజర్ పవన్ కుమార్ రెడ్డి, కో ఆర్డినేటర్ సురేష్ కుమార్ రెడ్డి, రక్తనిధి, సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శెట్టిగుంటలో పంజం, ధ్వజారెడ్డిల ఇంటింటి ప్రచారం



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు మండలంలోని శెట్టి గుంట గ్రామం నందు సోమవారం వైసీపీ సీనియర్ నేతలు పంజం సుకుమార్ రెడ్డి, రామిరెడ్డి ధ్వజ రెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కొరముట్ల ఎంపీ మిథున్ రెడ్డిల ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు ఆత్మీయంగా స్వాగతం పలుకుతూ హారతులతో స్వాగతించారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ రైల్వే కోడూరులో వైసీపీ పార్టీకి తిరుగు లేదని జగన్మోహన్ రెడ్డి మరల ముఖ్యమంత్రి అవుతారని మహిళలు జోస్యం చెబుతున్నారని వారు అన్నారు. ముఖ్యంగా ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం పార్టీని ఆదరిస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు షఫీ, ఆదం, సలాం, రమణారెడ్డి, రాజారెడ్డి, జడ్పిటిసి పాలెం కోటి రత్నమ్మ, మల్లు కృష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, ఆనాల చెంగల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. 2లక్షల రైతు రుణమాఫీ



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ సిపిఐ సిపిఎం ఇండియా కూటమి అధికారంలోకి రాగానే రైతుల రుణాలు రెండు లక్షల వరకు మాఫీ చేస్తామని కమలాపురం అసెంబ్లీ సీపీఐ అభ్యర్థి గాలి చంద్ర తెలిపారు. సోమవారం పెండ్లిమర్రి మండలం నంది మండలం గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రగల్భాలు పలికిన బిజెపి ఈ పదేళ్ల కాలంలో రైతుల ఆదాయం ఎంత రెట్టింపు చేసిందో బిజెపి ఎన్డీఏ కూటమి చెప్పాలన్నారు రైతులకు కనీస మద్దతు ధర లేక రైతుల పండించిన పంటకు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ పెట్టిన పెట్టుబడి కూడా రాని సందర్భంలో అప్పులు చేసి ఆత్మ చేసుకుంటున్నా దుస్థితి రోజు రోజుకు పెరుగుతుందన్నారు. కడప పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి వైఎస్ షర్మిల హస్తం గుర్తు పైన కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి గాలి చంద్ర కొడవలి గుర్తుపైన ఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహబూబ్ బాషా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేసి బాధుల్లా,గంగా సురేష్, నాయకులు కే.మునెయ్య, నాగార్జున,శివలు పాల్గొన్నారు.

# వైయస్సార్ పార్టీ గెలుపుతోనే రాష్ట్రాభివృద్ధి



జమ్మలమడుగు, మేజర్ న్యూస్ : వైయస్సార్ పార్టీ రాష్ట్రంలో గెలిస్తేనే రాష్ట్రానికి అన్ని రకాల సంక్షేమ పథకాలు వస్తాయని సీఎం జగన్మోహన్ రెడ్డి బామ్మర్ది చవ్వా జగదీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జమ్మలమడుగు పట్టణంలోని 14, 15 వార్డులలో కౌన్సిలర్లు, వైసీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు మరియు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో మెరుగైన సంక్షేమ పథకాలు అమలు చేసి వారి అభ్యున్నతికి పాటుపడ్డారని ఈ సార్వత్రిక ఎన్నికల్లో జమ్మలమడుగు ఎమ్మెల్యేగా డాక్టర్ సుధీర్ రెడ్డిని, కడప ఎంపీగా వైఎస్ అవినాష్ రెడ్డిని గెలిపించుకోవాలని వైయస్సార్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్క ఓటరు తమ విలువైన ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శ్రీనివాసులు రెడ్డి కౌన్సిలర్ సింగరయ్య, చాగలమర్రి మనోహర్ బాబు, గాజా శ్రీనివాసులు, వైసీపీ నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో పలువురు పార్టీలో చేరిక



రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం వైకోట అరుంధతి వాడకు చెందిన నాగిపోవు చిన్న పెంచలయ్య. చాపల జయరామయ్య తో పాటు మరికొందరు వైకోట అరుంధతిలో పూర్తిగా వైసిపి పార్టీకి చేరినట్లు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు విలేకరులకు తెలిపారు. ముఖ్యంగా వైకోట ప్రాంతంలో ఉన్న అరుంధతిలు మొత్తం వైసీపీలోకి చేరినట్లు వారు తెలిపారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిడి నాగేంద్ర, అంజిరెడ్డి, రిటైర్డ్ డి.ఎస్.పి సుబ్బారావు, రాజా, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఇంటింటి ఎన్నికల ప్రచారం



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని చెన్నారెడ్డి కాలనీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పులివెందుల మున్సిపల్ ఇన్‌చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి అయిన వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి అయిన వైయస్ అవినాష్ రెడ్డి లకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయితే పులివెందుల ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రతి పేదవానికి అన్ని రకాల పథకాలను అందజేస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల అయిందని అందులో పేదవారి అభివృద్ధికి అన్ని అంశాలతో కూడిన హామీలను ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైకాపా అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కోఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వృథా అవుతున్న మంచినీరు

## దుర్గదంగా మారుతున్న పరిసరాలు

కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం నగర పంచాయతీలో మొన్నటికి మొన్న అప్పాయపల్లె నిన్న అక్కా నగర్ పోలీస్ లైన్ పరిధిలో త్రాగడానికి గుక్కెడు నీళ్లు రాక నిత్యం ఇబ్బందులు పడుతున్నారు.. ఇలా పైపులైను లీకేజ్ అయ్యి కొన్ని నెలలు అవుతున్నా అనునిత్యం నీళ్లు తిప్పే స్థలం అయినా ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. సెలవులో ఉన్న పంపు ఆపరేటర్ తప్పా.. లేక ఇప్పుడు ఉన్న పంప్ ఆపరేటర్ల తప్పా.. లేక ఉన్నత అధికారుల తప్పా.. ఎవరిది తప్పు ఎందుకీ నిర్లక్ష్య ధోరణి ప్రజలు ఆరోగ్యాలంటే అంత చులకనా ప్రజల నా ఆరోగ్యాలతో చెలగాటమారుతున్నరు. కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని ఆర్‌డబ్ల్యూఎస్ మంచినీటి ట్యాంకు దగ్గర పైప్ లైన్ లీకేజీ పందులు కుక్కలు గేదెలు మునుగుతూ పోల్లాడుతూ ఉన్నాయి.. నిత్యం ప్రజలు తిరిగే ప్రదేశం అయినా పట్టించుకోని పంప్ ఆపరేటర్ గత కొన్ని రోజుల కిందట ఇక్కడ పది రోజులు డమ్మీ కొట్టారని పనిచేశారు అప్పుడు కనిపించింది అయినా పట్టించుకోలేదు ప్రజల ఆరోగ్యాలు అంటే అంత నిర్లక్ష్యమా ఎక్కడికి పోతుంది మన సమాజం. అడిగే వారు లేరు.. అడిగితే నిందలు అవమానలు ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరగా ఇలాంటి సమస్యలను పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## జోరుగా టీడీపి ఎన్నికల ప్రచారం



పులివెందుల టౌన్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం పార్టీ రావాలని అప్పుడే రైతులకు యువతకు న్యాయం జరుగుతుందని టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. పులివెందుల మండలం నల్లపురెడ్డి పల్లెలో పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి బీటెక్ రవి, ఆయన సతీమణి లతారెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుకు రెండు ఓట్లు వేసి పులివెందుల ఎమ్మెల్యే. కడప ఎంపీ అభ్యర్థులు బీటెక్ రవి, భూపేష్ రెడ్డిలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం పార్టీ రావాలని అప్పుడే రైతులకు యువతకు న్యాయం జరుగుతుందని ఎన్నికల ప్రచారంలో బీటెక్ రవి పేర్కొన్నారు. అదేవిధంగా బీటెక్ రవి, ఆయన సతీమణి లతారెడ్డి ప్రతి ఇంటికి తిరుగుతూ వచ్చే ఎన్నికలలో తెలుగుదేశానికి అవకాశం ఇవ్వాలని అప్పుడే మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం రైతులకు యువతకు అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని న్యాయం వైపు నిలబడి అభివృద్ధికి మీ వంతు సహాయంగా మీ అమూల్యమైన ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి ఎంపీ అభ్యర్థిగా భూపేష్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ముందుగా నల్లపురెడ్డి పల్లె గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి బీటెక్ రవి మరియు టీడీపి నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ, మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రైస్తవ సంఘ నాయకుల ఆధ్వర్యంలో షర్మిలమ్మకు మద్దతు



గోపవరం మేజర్‌న్యూస్: చట్టసభలలో క్రైస్తవుల స్వరం వినిపించాలంటే కడప పార్లమెంటు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మను గెలిపించాలి అంటూ స్థానిక క్రైస్తవ సంఘ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రైస్తవ నాయకులు మాట్లాడుతూ మోడీ హయాంలో ప్రస్తుతం దేశంలో క్రైస్తవులకు రక్షణ కొరబడిందని చర్చిలపై దాడులు జరుగుతున్నా పాస్టర్ల పక్షాన పట్టించుకునే నాథుడు లేడని వాపోయారు. ఈపరిస్థితుల్లో క్రైస్తవుల కొరకు ఉన్నతమైన పార్లమెంట్‌లో మన క్షేమం కొరకు గళం విప్పే ప్రజాప్రతినిధి కావాలని ఆ సత్తా వైయస్ షర్మిలమ్మకే ఉందన్నారు. క్రైస్తవులు మైనారిటీలు కాదు మెజారిటీ అని నిరూపించుకోవాలన్నా, దేవుని రాజ్యాన్ని నిర్మించాలన్నా, దేవుని పరిపాలన రావాలన్న క్రైస్తవ సమాజంలోని ప్రతి ఒక్కరూ సహోదరి షర్మిలమ్మను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక సేవకుల సమక్షంలో షర్మిలమ్మకు తమ పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పాస్టర్ సామ్యూల్, పాస్టర్ మోజేష్, పాస్టర్ కుమార్, పాస్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ ప్రభుత్వం లోనే అన్ని వర్గాలకు న్యాయం



వేముల. మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలి అంటే మళ్ళీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని సీఎం జగన్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు న్యాయం జరిగింది అని, దేశం లో ఎక్కడ లేని విధంగా మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, నామినేటెడ్ పోస్టుల లో 50% రిజర్వేషన్ కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిది అని ముఖ్యమంత్రి భామర్థి, ప్రముఖ వైద్యులు ఇసి దినేష్ రెడ్డి, సునీల్ రెడ్డి సతీమణి కృష్ణ తేజ, జగదీశ్వర్ రెడ్డి సతీమణి భార్య పద్మ, దుశ్యంత్ రెడ్డి సతీమణి శిల్పా రెడ్డి అన్నారు. వేముల మండలం లోని కొంద్రెడ్డి పల్లి, నారేపల్లి నందు సోమవారం ప్రముఖ వైద్యులు ముఖ్యమంత్రి భామర్థి ఇసి దినేష్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా కరపత్రాలను పంపిణీ చేసి ఫ్యాన్ గుర్తుకు వేటు వేసి జగన్ మోహన్ రెడ్డి ని, ఎంపీగా అవినాష్ రెడ్డి ని అఖండ మెజారిటీ తో గెలిపించుకోవాలన్నారు.

## న్యాయాన్ని గెలిపించండి

### బ్రదర్ అనిల్ కుమార్



బద్వేలు, మేజర్‌న్యూస్: ప్రజలు దేవుని చిత్తాను సారముగా న్యాయం పక్కన నిలబడాలని న్యాయాన్ని గెలిపించాలని బ్రదర్ అనిల్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం బద్వేల్ మున్సిపాలిటీ లోని రాఘవేంద్ర కళ్యాణమండపంలో ఆధ్యాత్మికంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్రదర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ దేవుని దృష్టిలో అందరూ సమానులేనని రాజు మంచోడు అయితే దేశం సుభిక్షంగా ఉంటుందని దేశాన్ని పాలించే వారిని మంచివారిని గుణవంతులనుగా చూసి ఎన్నుకోవాలని పేర్కొన్నారు. బైబిల్ ప్రకారం విష జంతువులు తేలుకు పాములకు దూరంగా ఉండాలని ఇవి ఎప్పుడూ మానవాళికి హానికరం చేస్తాయని అలాంటి వాటికి దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రభువు దృష్టిలో అందరూ సమానులేనని ఆధ్యాత్మికంగా దైవచింతనతో ఉండాలని ఇతరులకు అపకారం చేయకుండా తనవలే తన పొరుగు వారిని ప్రేమించాలని ఆధ్యాత్మిక పలుకులు పలికారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ దేగల సామ్యూల్ తో పాటు పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

## సంక్షేమం అమలు సియంతోనే సాధ్యం

### పోచంరెడ్డి నవ్యతేజ రెడ్డి



చెన్నూరు, మేజర్‌న్యూస్ : అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా కులాలు,మతాలు, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించడం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి కోడలు పోచంరెడ్డి నవ్యతేజ రెడ్డి అన్నారు. సోమవారం ఆమె చెన్నూరులోని పోలయ్య గారి వీధి,రెడ్డి వీధి,నాగల కట్ట వీధి లలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి తన మామ పీ.రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలలో ఏ పనులు అవసరమో ఆ పనులన్నిటి గుర్తించి ఆ పనులకు నిధులు కేటాయించి పనులన్నిటిని పూర్తి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రం ఇంకా అభివృద్ధి పథంలో నడవాలంటే కచ్చితంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అవసరం ఎంతైనా ఉందని. నియోజక వర్గం అభివృద్ధి పి.రవీంద్రనాథ్ రెడ్డి తోనే సాధ్యమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో, వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి దిలీప్ రెడ్డి,మండల కన్వీనర్ జి.ఎన్.భాస్కర్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,ఆర్ వి ఎస్ ఆర్,రామ సుబ్బారెడ్డి, ఆర్ ఎస్ ఆర్. ముదిరెడ్డి సుబ్బా రెడ్డి, శ్రీలక్ష్మి, మోహన్ రెడ్డి, గొర్ల పుల్లయ్య గారి శివారెడ్డి, సుబ్బయ్య,కార్తీక్, సిద్దవటం హరి,జేసిఎస్ కన్వీనర్లు నిరంజన్ రెడ్డి,ఆరవేటి శ్రీనివాసులు, పి. రమేష్ రెడ్డి, టి.ఎన్ చంద్ర రెడ్డి, ఎస్టీ సెల్ శ్రీనివాసులు, సర్పంచ్ సిద్ధిగారి వెంకటసుబ్బయ్య, మైనార్టీ నాయకులు అన్వర్ భాష,మునీర్ అహ్మద్,జుమన్, అబ్దుల్ రబ్, వారిష్, హస్రత్, ఎంపీటీసీలు,సర్పంచులు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మే 10,11తేదీల్లో వివాహ తర్ఫీదు శిక్షణా తరగతులు

కడప రూరల్ మేజర్ న్యూస్ : కడప మేత్రాసనం ఆదేశాల మేరకు నగర శివారు ప్రాంతం రామాంజనేయ పురం లో ఉన్న పాస్టరల్ సెంటర్ నందు వివాహం చేసుకోబోయే యువతీ యువకులకు మే నెల 10,11 తేదీల్లో వివాహ తర్ఫీదు శిక్షణా తరగతులు నిర్వహించ బడతాయని ఆ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ వర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉంటాయని చెప్పారు ఇందులో డాక్టర్, లాయర్, పోలీసు అధికారి గురువులు, కన్యా స్త్రీలు పాల్గొని మంచి అవగాహన కల్పిస్తారని చెప్పారు కాబట్టి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు రెండు రోజుల పాటు అక్కడే ఉండే యువతీ యువకులకు భోజన వసతి కూడా కల్పించ బడుతుందని తెలిపారు కావున ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఫాదర్ ప్రసాద్ కోరారు.

## 101 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### వ్యక్తి అరెస్టు మినీ లారీ రెండు మోటర్ సైకిల్ స్వాధీనం




పోరుమామిళ్ల మేజర్‌న్యూస్: కడప ఫారెస్ట్ డివిజన్ లోని పోరుమామిళ్ల అటవీ ప్రాంతంలో 101 ఎర్రచందనం దుంగలు, ఒక మినీ లారీ, రెండు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకోవడంతోపాటు ఒక ఎర్రచందనం స్మగ్లర్ ను అరెస్టు చేసినట్లు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి. శ్రీనివాస్ తెలిపారు. ఈ సంఘటనపై ఆయన మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేరకు ఆదివారం డీఎస్పీ చెంచుబాబు ఆధ్వర్యంలో ఆర్ఐ చిరంజీవి, ఆర్ఎస్ఐలు మురళీధర్ రెడ్డి, నరేష్ వారి టీం కడప జిల్లా అడవి ప్రాంతం పోరమామిళ్ల రేంజ్ మల్లేపల్లి సెక్షన్ ఇటుకులపల్లి అటవీ పరిధిలో చందనాల బోరు నుంచి కూంబింగ్ చేపట్టినట్లు చెప్పారు. ఎర్రబావి చెరువు వద్ద ఎర్రచందనం దొంగలను రవాణా చేయడానికి సిద్ధంగా ఉంచిన మినీ లారీని కనుగొనడంతో. ఆ ప్రాంతాన్ని టాస్క్ ఫోర్స్ సిబ్బంది చుట్టుముట్టారు. అయితే అక్కడ ఉన్న స్మగ్లర్లలో కొందరు పారిపోగా ఒకరిని పట్టుకోగలిగారు. అతనిని కడప జిల్లా ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కోమి రోలు అంకయ్య (39) గా గుర్తించారు. ఆప్రాంతంలో 101 ఎర్రచందనం దొంగలతోపాటు టాటా గూడ్స్ క్యారియర్, రెండు మోటార్ సైకిలను స్వాధీనం చేసుకున్నారు. ఎర్రచందనం దొంగలు 2959 కిలోల బరువు ఉన్నట్టు తెలిపారు. స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ మొత్తం సుమారు కోటి రూపాయలు వరకు ఉండవచ్చునని తెలియజేశారు. పారిపోయిన వారికోసం గాలింపు చర్యలు చేపట్టినట్టు ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి చెంచురాజు ఏఎస్పి జె శ్రీనివాస్,ఆర్ ఐ లు చిరంజీవి,సురేష్ కుమార్ రెడ్డి, సీఐ సురేష్ కుమార్ ఆర్ఎస్ఐలు మురళీధర్ రెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ఎస్సై రఫీ పాల్గొన్నారు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న సిబ్బందిన ఎస్పీ పి శ్రీనివాస్ రివార్డులతో సత్కరించారు.

## ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపే మా లక్ష్యం

బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేలు నియోజకవర్గం, బద్వేలు మునిసిపాలిటీ పాత స్టేట్ బ్యాంక్ వెనక వాసవీ అపార్ట్మెంట్ మైదుకూరు రోడ్డు, రెడెయ్య మఠం వీధి, గాండ్ల వీధి, పప్పుల వీధి, రాజుగారి వీధి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో ని ప్రజలకు వివరిస్తూ, మోదీ చంద్రబాబు సహాయం తో బద్వేలు సంపూర్ణ అభివృద్ధి జరగాలంటే, బద్వేలు నియోజకవర్గ బీజేపీ – టీడీపీ – జనసేన ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా రోశన్న కమలం గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరిన యువనేత రితేష్ రెడ్డి కోరారు. ప్రచారంలో యువనేత రితేష్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా రోశన్న, తెలుగుదేశం పార్టీ, బీజేపీ పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు, పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో విజయజ్యోతి



బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ లోని నాలుగు రోడ్ల సెం టర్ నుంచి మైదుకూరు రోడ్డు లో అంగళ్ళ దగ్గర వెంక టయ్య నగర్‌లో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని బద్వేల్ నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే ఒక్కసారి విజయ జ్యోతి అనే నాకు ఒక్క అవకాశం ఇవ్వండి అని నియోజకవర్గంలో అభివృద్ధి చేసి చూపిస్తా వైఎస్ షర్మిలారెడ్డికి ఎంపీకి ఓటు వేయాలని ఆమె కోరారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రుణ మాఫీ రెండు లక్షల రూపాయలు, మహిళలకు 8333 ప్రతినెల ఇస్తుందన్నారు అంతేకాకుండా గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు పింఛన్ 4000 రూపా యలు వికలాంగులకు 6000 ఇస్తుందన్నారు కార్యక్రమంలో బద్వేలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అచ్యుత రాజు, రఘు రామిరెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఒక అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

**దాసరిపల్లి జయచంద్రారెడ్డి**



ములకలచెరువు, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లె నియోజకవర్గం పెద్దతిప్పస ముద్రం మండలం మల్లెల పంచాయతీలో సోమవారం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి విజయ సంకల్పయాత్ర నిర్వహించారు.తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తలు నాయకులు ప్రజలు డప్పు వాయిద్యాలతో పూలు వెదజల్లుతూ భారీ ఎత్తున ఘన స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి ఉమ్మడి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను బాబు షూరిటి భవిష్యత్తు గ్యారెంటీ పథకాల కరపత్రాలను ఓటర్లకు అందిస్తూ ఎమ్మెల్యేగా తనకు సైకిల్ గుర్తుపై మన ఉమ్మడి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం పువ్వు గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామానికి చెందిన వైసిపి నాయకులు జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు . కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆనంద్ రెడ్డి, సర్పంచ్ శ్రీకంఠ రెడ్డి, గొందిపల్లి భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్,గడ్డపార రామకృష్ణారెడ్డి,పాయల మునిరెడ్డి, కుందిలి వెంకటరెడ్డి, సంపత్ కోట కిట్టన్న, ఎమ్మార్పీఎస్ రవి, టీడీపీ జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# వైసిపిలో అసంతృప్తి చల్లారలేదా?

**వైసీపీ నాయకులు టిడిపి వైపు చూస్తున్నారా?**

**వైసిపి ప్రచారంలో స్థానిక నాయకులు ఎందుకు కనబడడం లేదు!**

**అసంతృప్తి కొంప ముంచనుందా**



పుల్లంపేట, మేజర్‌న్యూస్: పుల్లంపేట మండలంలో వైసీపీలో నెలకొన్న అసంతృప్తి అగ్ర నాయకుల బుజ్జగింపులతో కూడా చల్లారినట్లు కనిపించడం లేదు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అందరినీ ఒక్క తాటిపై తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్న అవి అంతలా ఫలించేలా కనిపించడం లేదు. ఇందుకు ప్రధాన ఉదాహరణలే ఇటీవల పుల్లంపేట మండలంలో వైసీపీ ప్రచారంలో కనిపిస్తున్న దృశ్యాలు. మొన్న దలవాయిపల్లి లో జరిగిన కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు మల్లికార్జున రెడ్డి హాజరు కాకపోవడం, మండలంలో జరిగే ఏ కార్యక్రమానికి హాజరు కాకుండా సైలెంట్‌గా ఉండడం, అలాగే సోమవారం పుల్లంపేట మండలం జాగువారిపల్లిలో జరిగిన ప్రచార కార్యక్రమంలో ఉప సర్పంచ్, వైసీపీ సీనియర్ నాయకులు మౌలాలి రెడ్డి హాజరు కాకపోవడం, ఇలా అనేక దృశ్యాలు కనిపిస్తుండడంతో మరి పుల్లంపేట మండలంలో ఈ అసంతృప్తి గోల ఎప్పటికీ సమసిపోతుందో అర్థం కాని పరిస్థితి ఇలా ఏర్పడిందని కార్యకర్తలు చర్చించుకుం టున్నారు. ఎలక్షన్‌కు కేవలం రెండు వారాల సమయం ఉండడం, ఇంకా మండలంలోని వైసిపి నాయకుల మధ్య అంతర్గత విభేదాలు ఉండడంతో ఇలాగే కొనసాగితే మొదటికే మోసం వస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు.

**అతి త్వరలో కార్యాచరణ ప్రకటిస్తా,,,**

అతి త్వరలో తన కార్యాచరణ ప్రకటిస్తానని జాగువారిపల్లి ఉప సర్పంచ్ మౌలాలిరెడ్డి తెలియజేశారు. తన ప్రమేయం లేకుండా తనకు సమాచారం లేకుండా మా పంచాయతీలో ప్రచారం నిర్వహించడం ఏమిటని, పదేపదే ఇలా మమ్మల్ని నిర్లక్ష్యం చేయడం భావ్యం కాదని, పార్టీ పెద్దలు కూడా ఇలాంటి విషయాలను ప్రోత్సహిస్తే పార్టీకి నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని, గ్రామాలలో తమను అవమానపరిచేలా తాము వైసీపీ నాయకులమా కాదా అనేలా వ్యవహరించడం పద్ధతి కాదని, ఇలాగే వ్యవహరిస్తే అతి త్వరలోనే తమ కార్యచరణ ప్రకటిస్తామని, తమకు పార్టీపై అసంతృప్తి లేదని కానీ తమను నిర్లక్ష్యం చేస్తూ అవమానించేలా వ్యవహరిస్తే మాత్రం తాము కూడా అలాగే వ్యవహరించాల్సి వస్తుందని ఆయన తెలియజేశారు.

## రాష్ట్రఅభివృద్ధి కోసం సైకిల్ గుర్తుపై ఓటు వేయండి



ఖాజీపేట మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తు పై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. సోమవారం మండల పరిధిలోని రావులపల్లె పంచాయతీ పరిధిలో గల పాటిమీద పల్లె గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త పుట్టా వెంకటస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలనువివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరోగమన దశలో నడిపిస్తుందని ప్రజలందరిపై అప్పులభారం మోపిందని విమర్శించారు. రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి దిశగా పయనించాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. గంగవరం ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్ 2014, 2019 సార్వత్రిక ఎన్నికలలో రెండుసార్లు ఓడిపోయినా నిత్యం ప్రజల వెంట ఉండడం ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తున్న విషయం నియోజకవర్గ ప్రజలు దృష్టిలో ఉంచుకొని రాబోవు సార్వత్రిక ఎన్నికలలో పుట్టా సుధాకర్ యాదవ్ ను గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంల దాసరి శ్రీనివాసులు, ఉప సర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి, ఐ టి డి పి మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జున రెడ్డి, గంగవరం శ్రీనివాసులురెడ్డి, దాసరి బాలకృష్ణ, దాసరివెంకటేశ్వర్లు, మాజీ డీలర్ రవి తెలుగుదేశం పార్టీకార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**మాజీ ఎమ్మెల్సీ దేవగుడి**



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి జమ్మలమడుగు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి దేవగుడి భూపేష్‌రెడ్డిల గెలుపుకు ప్రతి ఒక్కరూ సహకరించి మీ విలువైన ఓట్లు వేసి వేయించి అఖండ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం జమ్మలమడుగు మండలంలోని మోరగుడి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం దేవగుడి నారాయణరెడ్డి నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూపేష్ రెడ్డికి సైకిల్ గుర్తుకు, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ఆదినారాయణ రెడ్డికి కమలం గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల కోసం శాశ్వత వారి అభివృద్ధి కోసం కృషి చేస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ, నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా 'పుట్టా' ఎన్నికల ప్రచారం



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు మున్సిపాల్టి పరిధిలోని 25వ వార్డు చిన్నయ్యగారిపల్లె, శెట్టివారి పల్లెలో సోమవారం పుట్టా సుధాకర్ యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చిన్నయ్యగారిపల్లె నందు ఓబులరెడ్డి వర్గం వారు ఇంటి వద్ద సన్మాన కార్యక్రమం నిర్వహించి ప్రచారం కొనసాగించారు. ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టి అడుగడునా నీరాజనాలు పట్టారు. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా శెట్టివారిపల్లె గ్రామానికి చెందిన నాదెండ్ల వీరయ్య,, కాలవపల్లె సిద్దయ్య, కొవ్వూరు సుబ్బరాజు, సిద్దిక్ మరియు పలు ముస్లిం కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఎన్డీయే ఉమ్మడి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, ధనపాల జగన్, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## వైసిపి వీడి టీడీపిలోకి 30 కుటుంబాలు చేరిక

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ తెలుగుదేశంపార్టీ నంద్యాల కొండారెడ్డి సమక్షంలో గాలిపోతుల సుదర్శన్ ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీలో 30కుటుంబాలు చేరారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ టిడిపి ప్రవేశపెట్టిన మానిఫెస్టోలో ఉన్న సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్శితులై ఆపథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయా కుటుంబాలు ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధించడానికి ఎక్కువ అవకాశాలున్నాయని నమ్మి పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో గాలిపోతుల క్రీస్టాఫర్, దియా కుమార్, గాలిపోతుల ఏసన, ఏటూరి వెంకటయ్య, కోగటం మణి కుమార్, కంసలా వినయ్ కుమార్, గాలిపోతుల నిలమ్మ, బీరం సుభద్ర, తిట్ల సుశీల, మంచాల విజయ..కార్యక్రమంలో పాల్గొన్న వార్డు నాయకులు, రమణ, ఒనెషు, యేసేబు, ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.



నంద్యాల వరదరాజుల రెడ్డి తనయుడు కొండారెడ్డి ఆధ్వర్యంలో